## హస్తా నక్షత్ర జాతకుల గుణగణాలు

హస్తా నక్షత్రానికి అధిపతి చంద్రగ్రహం, రాశి అధిపతి బుధుడు, అధిదేవత సూర్యుడు, జంతువు, మహిషి(గేదె). ఈ నక్షత్రజాతకులు ఆకర్షణ కలిగి ఉంటారు. ఎదుటి వారి కష్టాలను సులువుగా అర్ధం చేసుకుంటారు. అడగకనే సహాయం చెస్తారు. మంచి స్నేహితులు ఉంటారు. ప్రేమ వివాహాలు జీవితములో ప్రధాన ప్రస్తావన ఔతుంది. వ్యుహాలు రహస్యం అయినా కొందరికి మాత్రం చెప్తారు. చేసిన తప్పులను అడగకుండా మీకు మీరుగా ఒప్పుకుంటారు. దూరప్రాంత చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలు, జివితంలో మంచి మలుపులు ఔతాయి. వృత్తి ఉద్యోగాలలో శక్తి సామర్ధ్యాలకు గుర్తింపు కొంత కాలం వేచి ఉండాలి. న్యాయస్థానాలను కూడా ఆశ్రయించవలసి ఉంటుంది. వీరి వద్ద సలహాలు తీసుకున్న వారి కంటే వీరు తక్కువ స్థాయిలో ఉండడము వీరిని బాధిస్తుంది. సర్దుకు పోవడం వలన వైవాహిక జివితం సజావుగా సాగుతుంది. స్వంత తెలివి తేటలతో వ్యాపారాలను అభివృద్ధిపరచి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తారు. సహోదరీ వర్గం పట్ల అభిమానం కలిగి ఉంటారు. అనుకున్న ప్రదేశంలో ఇష్టమైన విద్య అభ్యసిస్తారు. బంధువుల వలన కొన్ని అపోహాలు ప్రచారంలో ఉంటాయి. సంతానం పేరు ప్రతిష్టలు తెస్తారు.

| నక్షత్రములు | 1వ పాదం | 2వ పాదం | 3వ పాదం | 4వ పాదం |
|---|---|---|---|---|
| హస్త | మంచిది | మంచిది | మగ-తండ్రికి,ఆడ-తల్లికి | మంచిది |

[13] **హస్త** -మంచి కీర్తి, గవురవము,గామ్భిర్యము, విద్య ,సంపద, పెద్దల వాళ్ళ గవురవము ,దైవ భక్తీ ,ఉపకార గుణము ,మహిళలకు ఆనందము కలిగించే స్వభావము ,వ్యాపారస్తుడు, వాళ్ళు వంచి పని చేయువాడు అభిరుచి గలవాడు ,కనికరము లేను అగును